క్లుప్తంగా

వైభవంగా శివపార్వతుల కల్యాణం



కల్యాణంలో పాల్గొన్న భక్తులు

మల్కాపురం: జీవీఎంసీ 60వ వార్డు గుల్లల పాలెం మహాత్మాగాంధీ షాపింగ్ కాంప్లెక్స్ ఆవ రణలోని షిర్డీసాయిబాబా మందిరం ఆవ రణలో సోమవారం శివపార్వతుల కల్యాణం వైభవంగా నిర్వహించారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నేటి నుంచి గురువారం ఉదయం వరకు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. దీనిలో భాగంగా తొలి రోజు సోమవారం శివపార్వతుల కల్యా ణం నిర్వహించారు. సాయంత్రం శివ దీక్ష విశిష్టత ను ఆలయ ప్రధాన అర్చకుడు చంద్రశేఖర్ శర్మ వివరించారు.

విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్ల పంపిణీ



విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్లు అందజేస్తున్న హెచ్ఎం శ్రీనివాసరావు

కంచరపాలెం: స్థానిక కంచరపాలెం పరిధి రామ్మూర్తిపంతులుపేట ఉన్నత పాఠశాలలో నాంది ఫౌండేషన్ పీవో సత్య ఆధ్వర్యంలో విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేశారు. ఆర్పీపేట పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివా సరావు చేతుల మీదుగా 94 మందికి స్పోర్ట్స్ కిట్లు అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ఎస్‌ఏ ఆకుల ఇందిర, పాఠశాల పీఈటీ బాలరాజు, ఉపాధ్యాయులు, పేరెంట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మగ్గం వర్క్స్‌పై మహిళలకు ఉచిత శిక్షణ

మల్కాపురం: జీవీఎంసీ 58వ వార్డు పిలకవాని పాలెంలో కోరమాండల్ ఇంటర్నేషనల్ సంస్థ సౌజన్యంతో సామాజికభవనంలో మగ్గం వర్క్స్‌పై మహిళలకు నిర్వహించనున్న శిక్షణ తరగతులను సోమవారం సంస్థ డిప్యూటీ మేనే జర్ శేషపు వెంకటరమణ,డిప్యూటీ మేనేజర్ (సీఎస్ఆర్)సంతోష్ ప్రారంభించారు. వారు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలనే ఆలోచనతో సీఎస్ఆర్ నిధులతో పారిశ్రామిక ప్రాంత మహిళలు, యువతులకు స్వయం ఉపాధి కార్యక్రమాల్లో ఉచితంగా శిక్షణ అంది స్తున్నామన్నారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కనక మహాలక్ష్మికి అష్టదళ పద్మారాధన నేడు

డాబాగార్డెన్స్: ఉత్తరాంధ్ర కల్పవల్లి, విశాఖ వాసుల ఆరాధ్యదైవం కనక మహాలక్ష్మికి 108 స్వర్ణ పుష్పాలతో మంగళవారం అష్టదళ పద్మారా ధన నిర్వహించనున్నారు. ఉదయం 7 నుంచి 8 గంటల వరకు నిర్వహించనున్న ఈ ప్రత్యేక పూజలో పాల్గొనదలచే భక్తులు రూ.1,116 చెల్లిం చి పేర్లు నమోదు చేసుకోవాలి. వివరాలకు 0891 – 2711725, 2566514కు ఫోన్ చేయవచ్చు. భక్తులు యూనియన్ బ్యాంక్ అకౌం ట్ నంబరు 060810011006681 (టౌన్ కొత్త రోడ్డు బ్రాంచ్, ఐఎఫ్ఎస్‌సీ కోడ్ యూబీఐఎన్ 0806081)కు ఆన్‌లైన్ పేమెంట్ చేసి, పేరు, గోత్రం తెలిపితే వారి పేరిట పూజ నిర్వహిస్తారు.

కార్మికులకు వేతనాలు చెల్లించాలి



దీక్షలో పాల్గొన్న సీఐటీయూ నాయకులు

కూర్మన్నపాలెం: కార్మికులకు వేతనాల చెల్లిం పులో ఉక్కు యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తోందని సీఐటీయూ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రకటించిన ప్యాకే జీలో జీతాలకు ప్రాధాన్యం ఉంటుందని కేంద్ర ఉక్కు మంత్రి ప్రకటించినా ఉక్కు యాజ మాన్యం పట్టించుకోవడం లేదన్నారు. స్టీల్‌ప్లాం ట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం జంక్షన్ వద్ద నిర్వహిస్తున్న ఉక్కు పోరాట దీక్ష శిబిరంలో సోమవారం సీఐటీయూ నాయ కులు వెంకటేశ్వరరావు, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

విశేషంగా స్వర్ణ తులసీదళార్చన

సింహాచలం: ఏకాదశిని పురస్కరించుకుని శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి సోమవారం స్వర్ణ తులసీ దళార్చన వైభవంగా జరిగింది. ఆలయ కల్యాణమండపంలో ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి, భూదేవిలను వేం జేపచేశారు.108 స్వర్ణ తులసీ దళాలతో అష్టో త్తర శతనామావళి పూజ నిర్వహించారు.

శివ పూజకు వేళాయె



నరవ ఉమానాగలింగేశ్వరాలయంలో స్వయంభూగా వెలసిన శివలింగం



శివరాత్రికి ముస్తాబవుతున్న నరవ శివాలయం

శివరాత్రి ఉత్సవాలకు సిద్ధమైన శివాలయాలు

జాగారాలకు ప్రత్యేక ఏర్పాట్లు



నందమూరినగర్ శివాలయంలో పూజలు

గోపాలపట్నం: పరమ శివుడికి ప్రీతికరమైన మహాశివరాత్రి పూజలకు శివాలయాలు సిద్ధమ య్యాయి. భక్తులు భక్తి శ్రద్ధలతో జాగారాలు చేయ డానికి వీలుగా ఏర్పాట్లు చేస్తున్నారు. శివరాత్రి రోజంతా భక్తులు నీలకంఠుడిని దర్శించుకుం టారు. మరో వైపు చాలా మంది భక్తులు శివరాత్రి రోజు జాగరణ చేసి మరుసటి రోజు వేకువ జామున పుణ్యస్నానా లు ఆచరించి శివ య్యను దర్శించుకుంటారు.ఈ నేపథ్యంలో అర్చనలు, అభిషేకాలు, రుద్రాభిషేకా లకు నిర్వా హకులు ఏర్పాట్లు చేస్తున్నారు.

విస్తృత ఏర్పాట్లు

గోపాలపట్నంలోని చంద్రమౌళీశ్వరాల యంలో, కాకానినగర్ శివాలయంలో సీతారామరాజునగర్ ఉమా రామలింగేశ్వరాలయంలో ఏర్పాట్లు పూర్తికా వచ్చాయి. ఉదయం నుంచే విశేష పూజలు జరుగు తాయి. కాకానినగర్ శివాలయంలో లింగోద్భవ సమ యంలో రుద్రాభిషేకాలు చేయనున్నారు.



శివపార్వతులు

స్వయంభూ నాగలింగేశ్వరాలయం

నరవలో స్వయంభువుగా వెలసిన నాగలింగేశ్వాల యంలో శివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహి స్తారు. స్థల పురాణం ప్రకారం వందల ఏళ్ల కిందట రైతు పొలం దున్నుతుండగా నాగలికి శివలింగం తాకడంతో తవ్వి బయటకు తీశారు. శివలింగంగా గుర్తించిన తర్వాత ఆ రైతు పూజలు చేశారు. కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా పేరొందిం ది. అప్పటి నుంచి చుట్టు పక్కల ప్రాం తాల ప్రజలు అధిక సంఖ్యలో తర లివచ్చి స్వామికి పూజలు చేస్తు న్నారు. స్థానికుల సహకారంతో ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నారు.

- ఎన్ఏడీ జంక్షన్ శివాలయంలో ఉదయం నుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరై పంచా మృతాలు, క్షీరాభిషేకాలు చేస్తారు. ఇందుకు ఆల యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.
- శివరాత్రి రోజుహర నామస్మరణ మార్మోగనుం ది. జాగారాలు చేసే భక్తుల కోసం ప్రత్యేక పూజ లతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

వినూత్నంగా అంగన్‌వాడీలకు శిక్షణ

విశాఖ విద్య: అంగన్‌వాడీ కార్యకర్తలకు జ్ఞానజ్యోతి శిక్షణ వినూత్నంగా సాగుతోంది. గోపాపట్నం మం డల పరిధిలోని కార్యకర్తలందిరకీ మాధవధార మున్సిపల్ హైస్కూల్లో శిక్షణ ఇస్తున్నారు. దీనిలో భాగంగా సోమవారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహిం చారు. కేంద్రాల్లో పిల్లలకు ఆటపాటలతో చదువు చెప్పడమే కాకుండా మరింత బోధన నైపుణ్యం పెం పొందించేలా పలు అంశాలపై శిక్షణ ఇస్తున్నారు. సీడీపీవో రమణ కుమారి పర్యవేక్షణలో కొనసాగు తున్న శిక్షణ తరగతులు ఉత్సాహంగా సాగుతు న్నాయి. గ్రాడ్యుయేషన్ డేలో భాగంగా పట్టా అం దుకున్నట్టు నిర్వహించిన కార్యక్రమం ఆకట్టుకుం ది. వయసుతో నిమిత్తం లేకుండా కార్యకర్తలంతా గ్రాడ్యుయేషన్ డేలో పాల్గొన్నారు.



గ్రాడ్యుయేషన్ డేలో ఉల్లాసంగా అంగన్‌వాడీ కార్యకర్తలు

పాఠశాల ఎదురుగా చెత్తకుప్ప

సింధియా: జీవీఎంసీ 40వ వార్డు సింధియా న్యూకా లనీలోని ప్రభుత్వ పాఠశాల ఎదుట పారిశుధ్యం లోపించడంతో తల్లిదండ్రులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. వారం రోజులుగా పాఠశాల ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో చెత్తాచెదారం, వ్యర్థాలు డంప్ చేస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడంతో ఆ మార్గంలో రాకపోకలు సాగిస్తున్న విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా పాఠశాలలో బాత్‌రూమ్‌లు, క్లాసు రూమ్‌లు అభివృద్ధి పరు స్తున్న తరుణంలో బయట పారిశుధ్యం లోపించ డంతో అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.అధికారులు స్పందించి పాఠశాల ఎదురుగా చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



ప్రభుత్వ పాఠశాల ఎదుట చెత్తాచెదారం

కాలుష్య నియంత్రణకు సహకరించండి

డాబాగార్డెన్స్: నగరంలో కాలుష్య నియంత్రణకు అందరూ సహకరించాలని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి కోరారు. ప్రతి ఒక్కరూ వారం లో ఒకరోజు వ్యక్తిగత వాహనాలు వీడి, ప్రజా రవాణా వినియోగించాలని కోరారు. ఆమె సోమవారం తమ క్యాంపు కార్యాలయం నుంచి ప్రజా రవాణా వ్యవస్థ ఏపీఎస్ఆర్టీసీ బస్సులో జీవీఎంసీ ప్రధాన కార్యాలయానికి చేరుకున్నారు. మేయర్ మాట్లాడుతూ నగరంలో కాలుష్యం విపరీ తంగా పెరిగిపోతున్న దృష్ట్యా ప్రజా రవాణా వ్యవ స్థను ఉపయోగించాలనే నిర్ణయం మేరకు జీవీఎంసీ అధికారులు, ఉద్యోగులు వాటినే ఉపయోగిస్తున్నా రన్నారు. ప్రజలు సహకరించాలని కోరారు.



జీవీఎంసీ కార్యాలయానికి ఆర్టీసీ బస్సులో వచ్చిన మేయర్ హరి వెంకటకుమారి

జ్యోతిర్లింగాల ప్రదర్శన ప్రారంభం



జ్యోతిర్లింగాల ప్రదర్శన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న అతిథులు



నృత్య ప్రదర్శన చేస్తున్న చిన్నారులు

అగనంపూడి: మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్క రించుకొని ప్రజాపిత బ్రహ్మకుమారీస్ సంస్థ అగనం పూడి (దివ్యజ్యోతి భవనం) ఆధ్వర్యంలో జ్యోతిర్లిం గాల ప్రదర్శనను ప్రారంభించారు. జ్యోతిర్లింగాల ప్రదర్శనను నాలుగు రోజుల పాటు నిర్వహించను న్నారు. దేశంలోని వివిధ ప్రదేశాల్లో ఉన్న జ్యోతిర్లిం గాల నమూనాలను రూపొందించి ఇక్కడ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ నీలబాబు, 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు మాట్లా డుతూ బ్రహ్మకుమారీస్ సంస్థ చేస్తున్న సేవా, ఆధ్యా త్మిక కార్యక్రమాలు ఎనలేనివన్నారు. సంస్థ విశాఖ జిల్లా ఇన్‌చార్జి బీకే వేణి అక్కయ్య మాట్లాడుతూ సోమవారం నుంచి బుధవారం వరకు రోజూ సాయంత్రం ఐదు నుంచి 8 గంటల వరకు ప్రదర్శన ఉంటుందని తెలిపారు. శివరాత్రి నాడు రోజంతా జ్యోతిర్లింగాల దర్శనం కల్పించడం జరుగుతుం దన్నారు. మానవాళి ప్రశాంత జీవనం గడపడం, విశ్వశాంతి కోసం సంస్థ ఆది నుంచి పనిచేస్తుందని చెప్పారు. మనిషి అనేక రకమైన ఒడుదుడుకులతో ఒత్తిళ్లకు గురవుతున్నారని, అటువంటి వారికి ప్రశాం తత చేకూర్చడమే సంస్థ లక్ష్యమన్నారు. జిల్లా కోఆ ర్డినేటర్ బీకే సోమేశ్వరి పర్యవేక్షణలో నిర్వహించిన కార్యక్రమంలో రాజయోగి బీకే శేఖర్ భాయాజీ, మెట్రో ఫార్మా కంపెనీ హెడ్ జె.శ్రీనివాసరావు, స్థానిక నాయకులు గవర సోమశేఖర్, గుదే సుశీలా గజేంద్రరావు, బలిరెడ్డి సత్యనారాయణ, కిడిమి హనుమంతురావు, కోసూరి తాతారావు, మునాసల అప్పలరాజు, సంస్థ అగనంపూడి ఇన్‌చార్జి బీకే రామ కోటి తదితరులు పాల్గొన్నారు.

అపరిచిత వ్యక్తులతో అప్రమత్తం

పెందుర్తి: పాఠశాలలు, ఇతర బహిరంగ ప్రదేశాల్లో అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని సబ్ ఇన్‌స్పెక్టర్ టి.ఆసిరితాత సూచించారు. సుజాతనగర్ లోని రవీంద్రభారతి పాఠశాలలో సోమవారం విద్యా ర్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మహిళలకు, ఆడపిల్లలకు రక్షణగా ఉన్న చట్టాలపై అవగాహన కలిగించారు. పలు అంశాలపై సూచనలు, సలహాలు అందించారు. ఎలాంటి ఇబ్బందులున్నా పాఠశాల యాజమాన్యం దృష్టికి తీసుకురావాలని సూచించారు. డీఎం కె.రమ్య, ప్రిన్సిపాల్ స్వరూప, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎస్ఐ అసిరితాత

దుర్గమ్మా.. చల్లగ చూడమ్మా



అమ్మవారి ఘటాలను ఊరేగిస్తున్న మహిళలు

గోపాలపట్నం: జీవీఎంసీ 89వ వార్డు కొత్తపాలెం దరి దుర్గానగర్‌లో దుర్గాదేవి అమ్మవారి పండగను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ 8వ వార్షికోత్సవం సందర్భంగా ఉదయం నుంచి అమ్మ వారికి అభిషేకాలు, కుంకుమ పూజలు చేశారు. అమ్మవారు చల్లగా చూడాలని కోరుతూ స్థానిక మహిళలు ఘటాలను ఊరేగించారు. మధ్యాహ్నం నుంచి మహా కుంభాభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారి తిరువీథోత్సవం వైభవం గా నిర్వహించారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి



విద్యార్థి శ్యామ్‌ను సత్కరిస్తున్న ఆచార్య ప్రేమానందం

విశాఖ విద్య: ఆంధ్ర విశ్వవిద్యాలయం పొలిటికల్ సైన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగ విద్యార్థి శ్యామ్ యూజీసీ జేఆర్ఎఫ్ సాధించారు. దివ్యాంగుడైన శ్యామ్ జాతీయ స్థాయిలో నిర్వహించిన ప్రతిభ అర్హత పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ జేఆ ర్ఎఫ్ సాధించడంపై విభాగాధిపతి ఆచార్య పేటేటి ప్రేమానందం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భం గా సోమవారం శ్యామ్‌ను విభాగంలో సత్కరిం చారు. తనకున్న వైకల్యాన్ని అధిగమించి ఉన్నతంగా ఎదగాలనే ఆకాంక్ష, పట్టుదలతో చదివి జేఆర్ఎఫ్ సాధించడాన్ని ప్రశంసించారు. విద్యార్థులు శ్యామ్‌ను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నతంగా రాణించాలని ఆకాం క్షించారు. శ్యామ్ మాట్లాడుతూ పరీక్షకు సన్నద్ధమైన విధానం, ఉపయుక్తంగా నిలిచిన గ్రంథాలు తదితర అంశాలను విద్యార్థులకు వివరించాడు.

డిఫెన్స్ మద్యం బాటిళ్ల స్వాధీనం

అక్కిరెడ్డిపాలెం: గాజువాకలోని వంటిల్లు సమీపం లోని హనుమాన్ ఆలయం వద్ద డిఫెన్స్ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు గాజువాక ప్రొహి బిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు తెలిపారు. సోమవారం బాష మణికంఠ, సురేష్ బాబు వద్ద డిఫెన్స్ లిక్కర్ 750 ఎంఎల్ 48 ఫుల్ బాటిళ్లను కలిగి ఉన్నారన్నా సమాచారంతో ఎక్సైజ్ ఏఈఎస్ ఈశ్వరరావు, ఎస్ఐ ముసలినాయుడు, సిబ్బందితో దాడులు నిర్వహించారు. మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని వీరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. అలాగే అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వడ్లపూడి ప్రాంతానికి చెం దిన కర్రి భాస్కరరావు రూ.25,000 అపరాధ రుసుం విధించినట్టు చెప్పారు.

కాలానుగుణంగా బోధనలో మార్పులు



ఫాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంను ప్రారంభిస్తున్న వీసీ సూర్యప్రకాశరావు

సబ్బవరం: దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం (డీఎస్ఎన్ఎల్‌యూ), ఎన్‌సీఈఆర్‌టీ సంయుక్తంగా విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం సోమవారం ప్రారంభమైం ది. దక్షిణ భారతదేశంలోని వివిధ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లకు ఐదు రోజుల పాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విశ్వవిద్యా లయ ఉపకులపతి ఆచార్య డి.సూర్యప్రకాశరావు పాల్గొని, మాట్లాడారు. ప్రతి రంగంలోనూ అభివృద్ధి చాలా కీలకమని, అధ్యాపకులు కూడా కలానుగుణంగా వచ్చే మార్పులను తెలుసుకుంటూ బోధన మెరుగుపర్చుకోవడం ఎంతో అవస రమన్నారు. నూతన విద్యావిధానంలో భాగంగా ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం నిర్వహించడం అభినందనీయమన్నారు. భవిష్యత్‌లో కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడానికి విశ్వవిద్యాలయం సిద్ధంగా ఉందన్నారు. కార్య క్రమంలో ఎన్‌సీఈఆర్‌టీ ఫ్యాకల్టీ డాక్టర్ శిల్పామనోజ్ఞ, డాక్టర్ లలిత, డాక్టర్ బాలాజీ, ఏపీ, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు నుంచి విచ్చే సిన అధ్యాపకులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి సమష్టి కృషి

గోపాలపట్నం: భీమిలి నియోజకవర్గంలో వైఎ స్సార్‌సీపీ బలోపేతానికి సమష్టిగా కృషి చేద్దామని పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివా సరావు (చిన్న శ్రీను) నాయకులకు సూచించారు. జీవీఎంసీ 89వ వార్డు నాయకుడు, వైఎస్సార్ సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు దొడ్డి కిరణ్ ఇంటి వద్ద భీమిలి నియోజకవర్గ పరిధిలోని వార్డు నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యకర్తలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. స్థానికంగా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనంతరం ఆయన్ను కిరణ్ సత్కరించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు ఆళ్ల పైడిరాజు, నియో జకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు కిరణ్ రెడ్డి, పార్టీ ఆనందపురం మండల అధ్యక్షుడు బంక సత్యం, కార్యకర్తలు తులసి, గౌరి, తరినాథ్, దొడ్డి సాయి, మళ్ల నూకప్పారావు, గణేష్, లక్ష్మణరావు, మధువర్మ తదితరులు పాల్గొన్నారు.



భీమిలి సమన్వయకర్త చిన్న శ్రీనును సత్కరిస్తున్న జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు దొడ్డి కిరణ్

ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంతత

విశాఖ విద్య: భగవతుండిని ఆరాధించడం.. ఆధ్యాత్మిక చింతన అలవర్చుకుంటే ప్రతీ ఒక్కరికీ ప్రశాంతత లభిస్తుందని శ్రీలహరి కృష్ణ భక్త బృందం నిర్వాహకుడు ఎస్. సుబ్రహ్మణ్యం అన్నారు. శ్రీ లహరి కృష్ణ మహిమ దిన ఉత్సవాలను సోమ వారం మర్రి పాలెంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల మతాలు ఏమైనా భగవం తుడు ఒక్కడేనన్నారు. అదే శ్రీలహరి కృష్ణ సిద్ధాం తమని చెప్పారు. ప్రతీ ఒక్కరూ భగవంతుడి ధ్యానం లో ఉండాలన్నారు. భగవంతుడిపై నమ్మకం ఉంచితే మనశ్శాంతి కలుగుతుందన్నారు. పరిసర కాలనీల నుంచి హాజరైన భక్తులకు లహరికృష్ణ ఆధ్యాత్మిక గ్రం థాలు, కరపత్రాలు అందజేశారు. అంతా కలసి సహ పంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమంలో బి.ప్రసాద్, జీవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సుబ్రహ్మణ్యం

సమర్థవంతంగా పోలీస్ విధులు

ఆరిలోవ: పోలీస్ విధులు ఎంత కష్టమైనప్పటికీ సమర్థవంతగా నిర్వర్తించాలని అనకాపల్లి జిల్లా అదనపు ఎస్పీ ఎం.దేవప్రసాద్ అన్నారు. విశాలాక్షి నగర్‌లోని కైలాసగిరి ఏఆర్ పోలీస్ క్రీడా మైదానం లో రెండు వారాలుగా నిర్వహించిన జిల్లా ఆర్మ్‌డ్ రిజర్వ్‌డ్ పోలీస్ వార్షిక డీమొబలైజేషన్ కార్యక్రమం సోమవారంతో ముగిసింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయనకు సిబ్బంది గౌరవ వందనం చేశారు. పోలీస్ జాగిలం ఆయనకు సెల్యూట్ చేసి ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లా డుతూ డీమొబలైజేషన్‌ను ఎవ్వరూ భారంగా భావించకూడదన్నారు. సిబ్బందిపై గురుతర బాధ్యత ఉందని, వ్యక్తిగత ఆరోగ్యం, కుటుంబంపై పూర్తి బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. విధి నిర్వహణలో జాగ్రత్తలు పాటిస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలని కోరారు. రెండు వారాల ప్రత్యేక కార్యక్రమంలో పరేడ్, వీఐపీ సెక్యూరిటీ నిర్వహణ, రక్షణ, ఆయుధాల వినియోగం, ఫైరింగ్ ప్రాక్టీస్, బందోబస్తు నిర్వహణ, బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, అత్యవసర పరిస్థితుల్లో మాబ్ కం ట్రోల్ తదితర నైపుణ్యాలను ఎలాంటి ఆటంకాలు లేకుండా పునఃసమీక్షించడం అభినందనీయమ న్నారు. కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ పి.నాగేశ్వర రావు, రిజర్వ్‌డ్ ఇన్‌స్పెక్టర్లు మన్మథరావు, రామకృ ష్ణారావు, అరవింద్ కిశోర్, రమణమూర్తి, సంజీవి రావు, ఆర్ఎస్ఐలు ఆదినారాయణ, మోహన్ తది తరులు పాల్గొన్నారు.



అదనపు ఎస్పీ దేవప్రసాద్‌కు సెల్యూట్ చేస్తున్న పోలీస్ జాగిలం

సామాజిక చైతన్యం పెంపొందించాలి

సీతంపేట : సామాజిక చైతన్యాన్ని పెంపొందించే విధంగా ఇస్కఫ్ కార్యక్రమాలు రూపొందించుకో వాలని నాగార్జున యూనివర్సిటీ పూర్వ వీసీ ఆచార్య వి.బాలమోహన్‌దాస్ సూచించారు. భారత సాంస్కృతిక సహకార స్నేహ సంఘం (ఇస్కఫ్) సర్వసభ్య సమావేశం ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ యువతలో సామాజిక చైతన్యం తీసుకురావాలని, కళలు అంతరించిపోకుండా భావితరాలకు అందిం చేలా ఇస్కఫ్ భవిష్యత్ కార్యక్రమాలు రూపొందిం చాలని సూచించారు. అనంతరం ఇస్కఫ్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కొత్త కార్యవ ర్గాన్ని బాలమోహన్‌దాస్ అభినందించారు. ఇస్కఫ్ జిల్లా అధ్యక్షుడిగా కె.సురేష్ కుమార్, క్షేత్రపాల్ రెడ్డి, మధుమతి, ఇమంది పైడిరాజు, జిల్లా ప్రధాన కార్య దర్శిగా దేవరకొండ మార్కండేయులు, కార్యద ర్శిగా కె.సత్యాంజనేయ, కోశాధికారిగా జి.సూర్యకు మారి, ఎం.ఎ.బేగం, సత్యవతి, ఉపాధ్యక్షులుగా జె.రాంప్రభు, సీహెచ్.మధుబాబు, రాజకుమారి, అప్పన్న, కె.విజయమణి, మనుపల్లా, వి.జహరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇస్కఫ్ రాష్ట్ర అధ్య క్షులు సుకుమారన్, ఎస్.నర్సింహులు ఎన్నికల అధి కారిగా వ్యవహరించారు. కార్యక్రమంలో ఉప్పల అప్పలరాజు, వి.వెంకటరావు, ఐ.ఎం.మహ్మద్, ఝాన్సీ మాధవి పాల్గొన్నారు.



ఇస్కఫ్ నూతన కార్యవర్గాన్ని అభినందిస్తున్న ఆచార్య బాలమోహన్‌దాస్

మూడు పుస్తకాల ఆవిష్కరణ

సీతంపేట : మార్క్సిస్టు అధ్యయన కేంద్రం ఆధ్వ ర్యంలో ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో మూడు పుస్తకాల ఆవిష్కరణ సభ సోమవారం నిర్వహించారు. కన్నడ మూలం నుంచి ఆచార్య జి.రామకృష్ణ రాసిన 'రుగ్వేద యదార్థ దర్శనం పుస్తకాన్ని ఎంవీఎస్ శర్మ ఆవిష్కరించగా, కొబడ్ గాంధీ రాసిన 'బీటలు వారిన స్వేచ్ఛ' పుస్తకాన్ని, వివినమూర్తి రాసిన 'వాడు నేను' నవలను పద్మ జా షా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆచార్య రామకృష్ణ మాట్లాడుతూ ప్రపంచ మౌఖిక సాహిత్యంలో రుగ్వేదానికి విశిష్ట స్థానం ఉంద న్నారు. కాలక్రమేణా రుగ్వేదాన్ని ఒక మత గ్రం థంగా చూస్తే నాటి సమకాలీన సమాజం, దాని సంక్లిష్టత, బహుముఖ రూపాలు, వాటి మధ్య ఉండే సంబంధాలను అర్థం చేసుకోవడం సాధ్యం కాదన్నారు. బహుముఖ కోణాల నుంచి విశ్లేషణ చేయాలని, ప్రాచీన సంకలనానికి నమూనాగా నిలిచిన రుగ్వేద యదార్థ దర్శనం పుస్తకం చద వాలని కోరారు. పద్మజా షా మాట్లాడుతూ కూడు, గూడు, నీడ మనిషి స్వేచ్ఛకు సంబంధించిన మూడు త్రిముఖ పార్శ్వాలని, అవి మనిషి మనుగ డకు ఎంతో ముఖ్యమైనవని తెలిపారు. దశాబ్ద కాలం పాటు జైలుపాలై నిరపరాధిగా బయటప డిన సామాజిక మేధో జీవి కోబడ్ గాంధీ రాజకీయ జ్ఞాపకాల దొంతరే బీటలు వారిన స్వేచ్ఛ పుస్త కమని తెలిపారు. రచయిత వివినమూర్తి మాట్లా డుతూ గత 60 ఏళ్ల నుంచి భారతదేశంలో సాగు తున్న వివిధ పరిణామాలను ఈ పుస్తకంలో ఆవి ష్కరించడం జరిగిందన్నారు. మార్క్సిస్టు అధ్య యన కేంద్రం నిర్వాహకులు జె.వి.సత్యనారాయ ణమూర్తి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో విశ్రాంత ఆచార్యుడు వృద్ధుల కల్యాణ రామా రావు, కె.ఎస్.మల్లీశ్వరి, కె.మురళి పాల్గొని పుస్తక సమీక్ష చేశారు.



పుస్తకాలు ఆవిష్కరిస్తున్న ఎంవీఎస్ శర్మ, పద్మజా షా